


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

విజయనగరం జిల్లా చిట్టంపాడులో వరుస మరణాలు చోటుచేసుకోవడం బాధాకరం. పక్షం రోజుల్లో ముగ్గురి మృతి వార్త నన్ను కలచివేసింది. అదే వ్యథ.. అదే దారుణం.. కొనసాగుతోంది. ఆస్పత్రికి వెళ్లేందుకు 7 కి.మీ. మోసుకెళ్లే పరిస్థితి. బిడ్డ చనిపోయాక మృతదేహం తీసుకెళ్లేందుకు కూడా అవస్థలు. పేదలు చనిపోతే మృతదేహాల తరలింపునకు అంబులెన్స్‌లు ఇవ్వరా?

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## అదే వ్యథ.. అదే దారుణం!

చిట్టంపాడులో వరుస మరణాలపై చంద్రబాబు ఆవేదన



2



# దీర్ఘాయుష్మాన్‌భవ

- లోకేష్‌కు పార్టీ నేతల ఆశీస్సులు
- టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా యువనేత జన్మదిన వేడుకలు
- పేదలకు బడ్డీ కొట్లు అందజేత
- జగన్‌రెడ్డి ఆటవిక పాలనపై లోకేష్ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు: కళావెంకట్రావ్

4

10 కౌంట్‌డౌన్ కామెంట్రీ



చంద్రబాబును గెలిపించడానికి పార్టీలోను, ఇతర పార్టీల్లో.. చివరకు పక్క రాష్ట్రాల్లో కూడా స్టార్ కాంపెయినర్లున్నారు. మంచి చేస్తున్నా నాకంటూ ఎవ్వరూ లేరు. అందుకే - ప్రజలే నా స్టార్ కాంపెయినర్లు.

వైఎస్సార్ ఆసరా సభలో జగన్

తాడేపల్లి ప్యాలెస్సున
మొదలైందిగ దుమారం!
నెమ్మదిగా మారుతోంది
పెత్తందారు కంఠస్వరం!!

మీరు తప్ప నాకెవరిని..
జనం చెవిలో పూలు
జాలిగొలుపు మాటలకు
తొలగిపోవు పాపాలు!!

స్టార్లూ.. కాంపెయినర్లని
కలపకులే.. పులిహోర!
నమ్మేటోడు ఎవడులేడు
చేసుకున్నావ్ చేతులార!!

పదిమందిని కలుపుకునే
బాబుతోటి పోలికా!?
కుతంత్రాల ఇంట్రావర్ట్
నీకు సాటి ఎవరిక!!

-మహాదేవ

# నా జన్మ సార్థకమయింది

- జనం మెచ్చేలా నా జన్మదినం జరిపారు
- ప్రజాసేవా కార్యక్రమాలతో స్ఫూర్తిగా నిలిచారు
- పుట్టినరోజుని పండుగ చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు: లోకేష్



అమరావతి: తన పుట్టిన రోజుని ఓ పండగలా జరిపిన ప్రతీ ఒక్కరికీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టి తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు స్ఫూర్తిగా నిలిచారు.

నా జన్మదినం జనానికి ఉపయోగపడేలా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల నా జన్మ సార్థకమైందని ఆనందిస్తున్నాను. వివిధ మాధ్యమాల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. మీ ఆశీస్సులు, ఆశీర్వాదాలు నాకు కొండంత బలం. నా జీవితం ప్రజాసేవకే అంకితమని లోకేష్ పేర్కొన్నారు.

అరాచక పాలన బాధితులందరూ స్టార్ క్యాంపెయినర్లే

## అక్కచెల్లెమ్మల్ని ఐదేళ్లుగా మోసగిస్తూనే ఉన్నావుగా!

జగన్‌రెడ్డిపై ఆనంద్‌బాబు ఫైర్



దమనకాండకు గురైన దళితులూ స్టార్ క్యాంపెయినర్లే

5

## బీసీ కులగణనపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు



ఎన్నికల్లో లబ్ధి.. రాజకీయ కుట్రలో భాగమే: కాలవ

8

ఆసరా కాదు..

## టోకరా!



- సంక్షేమాన్ని భూతద్దంలో చూపడమే..
- నాసిరకం మద్యంతో వేలమంది మృత్యువాత
- ఆ మాంగల్యాలు తెంచిన ఉసురు జగన్‌రెడ్డికే
- జగన్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

2

## అడుగడుగునా అనంతపురానికి అన్యాయం

- పాదయాత్ర హామీల్లో ఏ ఒక్కటీ అమలుచేయని జగన్
- చాగల్లు ముంపు బాధితులను ఆదుకుంటామన్న హామీ ఏమైంది?



3

జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 21

## నేతాజీ స్ఫూర్తితో
## అరాచక శక్తులపై పోరాటం: చంద్రబాబు

అమరావతి: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నివాళులర్పించారు. పోరాటం అనేది లేకపోతే సగం జీవితాన్ని కోల్పోయినట్లేనంటూ నేతాజీ చెప్పిన మాటల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితో అరాచక శక్తులపై పోరాడదామని పిలుపునిచ్చారు. నేతాజీ జయంతిని దేశం శౌర్యదినోత్సవంగా నిర్వహిస్తోన్న వేళ ఆ దేశభక్తుని సేవలు స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విటర్‌లో పోస్ట్ చేశారు.

## నేటి నుంచి భువనేశ్వరి 'నిజం గెలవాలి'

టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి 'నిజం గెలవాలి' పర్యటన బుధవారం తిరిగి ప్రారంభం కానుంది. 24వ తేదీ నుండి 3 రోజులపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భువనేశ్వరి పర్యటించనున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టు తట్టుకోలేక ఆవేదనతో చనిపోయిన వారి కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి, ఆర్థిక సాయం అందించనున్నారు. బుధవారం జగ్గంపేట, పెద్దాపురం, తుని, కాకినాడ నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తారు. 25న పి.గన్నవరం, అమలాపురం, రాజోలు, మండపేట, అనపర్తి నియోజకవర్గాల్లో, 26న అనపర్తి, నిడదవోలు, కొవ్వూరు, రాజానగరం నియోజకవర్గాల్లో పర్యటిస్తారు.

## 25నుంచి క్లస్టర్‌స్థాయి సమీకృత శిక్షణ తరగతులు

అమరావతి: తెలుగుదేశం పార్టీని మరింత వ్యవస్థీకృతం చేయడానికి నియోజకవర్గాల్లో క్లస్టర్ స్థాయి సమీకృత రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించాలని బాధ్యులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. జనవరి 25నుంచి 31వరకు ఇంటిగ్రెటెడ్ ట్రైనింగ్ సాగాలన్నారు. ఈ శిక్షణకు క్లస్టర్ పరిధిలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలంతా విధిగా హాజరవ్వాలన్నారు. అలాగే మహిళా నాయకత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి బూత్‌నుంచి ఒక మహిళ సమీకృత శిక్షణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు సూచించారు.

### దేశవ్యాప్తంగా ట్రెండింగ్‌లో
## రెండో స్థానంలో నారా లోకేష్..

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం టీడీపీ కార్యకర్తలు, నారా లోకేష్ అభిమానులు పెద్ద పండుగలా దీనిని నిర్వహిస్తున్నారు. లోకేష్ బర్త్ డేను పెద్ద పండుగలా నిర్వహిస్తున్నారు. మరోవైపు ఎక్స్ వేదికగా నారా లోకేష్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా ఎక్స్‌లో #HBDPureHeartedLokesh హ్యాష్ ట్యాగ్ రెండవ స్థానంలో ట్రెండ్ అవుతోంది. అలాగే రాజకీయ ప్రముఖులంతా లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# అదే వ్యథ.. అదే దారుణం!

## చిట్టంపాడులో వరుస మరణాలపై చంద్రబాబు ఆవేదన

- మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ కూడా ఇవ్వరా
- పెత్తందారు ముఖ్యమంత్రికి ఎలాగూ పేదల గోడు పట్టదు
- అడవి బిడ్డల మరణ ఘోషపై సీఎస్ అయినా దృష్టిపెట్టాలి

అమరావతి: విజయనగరంజిల్లా శృంగవరపుకోట మండలం చిట్టంపాడులో వరుస మరణాలపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పెత్తందారు ముఖ్యమంత్రికి ఎలాగూ పేదల గోడుపట్టదు... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయినా చిట్టంపాడు మరణాలపై దృష్టి పెట్టాలన్నారు. అడవి బిడ్డల మరణ ఘోషపై సమీక్ష జరిపి.. చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా టీడీపీ అధినేత స్పందించారు.

**చంద్రబాబు ఏమన్నారంటే...**

అదే వ్యథ... అదే దారుణం! విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం చిట్టంపాడులో గంగమ్మ, ఆమె 6నెలల కొడుకు మరణించి 15 రోజులు కాకముందే అదే గ్రామంలో ఏడాదిన్నర వయసున్న మరో చిన్నారి ప్రవీణ్ చనిపోయాడన్న వార్త మనసును కలచివేసింది. ఆసుపత్రికి తీసుకువెళ్ళడానికి 7 కిలోమీటర్లు డోలీపై మోసుకెళ్లారు. బిడ్డ చనిపోయాక మృతదేహాన్ని తీసుకువెళ్ళడానికి అంబులెన్స్ ఇవ్వకపోతే రూ.3 వేలు అప్పుచేసి ప్రైవేటు వాహనంలో రైల్వేస్టేషన్‌కు తెచ్చారు. పేదలు చనిపోతే వారి మృతదేహాలు తరలించడానికి అంబులెన్స్ ఇవ్వరా? ఏమిటీ అమానవీయ పరిస్థితి? ఈ పెత్తందారు ముఖ్యమంత్రికి ఎలాగూ పేదల గోడు పట్టదు.

అందుకే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని కోరుతున్నా. కనీసం మీరైనా దయచేసి ఆ అడవి బిడ్డల మరణ ఘోషపై ఒక్కసారి సమీక్ష చేయండి. తగుచర్యలు తీసుకోండి!" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.




## నిమ్మాడలో అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అధ్వర్యంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ కుటుంబ సభ్యుల మధ్య అంగరంగవైభవంగా ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కొర్ను నాగార్జున, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తితో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, తెలుగుయువత అధ్యక్షులు, నియోజకవర్గ యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆసరా కాదు.. టోకరా!

- సంక్షేమాన్ని భూతద్దంలో చూపడమే..
- నాసిరకం మద్యంతో వేలమంది మృత్యువాత
- ఆ మాంగల్యాలు తెంచిన ఉసురు జగన్‌రెడ్డికే
- జగన్‌రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

అమరావతి: గోరంత ఇచ్చి కొండంత ప్రచారం చేసుకునే సీఎం జగన్.. ఆసరా పేరిట మహిళలకు టోకరా వేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ మంత్రి పరిటాల సునీత దుయ్యబట్టారు. ఒక్కో మహళకు రూ. 15వేలు చొప్పున లబ్ధి అందించి జగన్ ఎక్కడాలేని ఆర్భాటం చేస్తున్నాడన్నారు. తెలుగుదేశం హయాంలో డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా ఒక్కో మహిళకు 20వేల చొప్పున అప్పటి సీఎం చంద్రబాబు కోటీమందికి లబ్ధి చేకూర్చిన విషయాన్ని ఈ సందర్భంగా సునీత గుర్తుచేశారు. ఒక్కో మహిళకు రూ.5 వేల లబ్ధిని కుదించటంతోపాటు, రాష్ట్రంలో 1.14కోట్ల డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే లబ్ధిదారులను కుదించారని అంటూ, ఈరకంగా 35 లక్షల మందికి మొండిచేయి చూపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి భారీ దోపిడీకి పాల్పడిన జగన్, మందుబాబుల ఇళ్లు గుల్ల చేయడమే కాదు, నాశిరకం మద్యం కారణంగా 30వేల మంది చావుకు కారణమయ్యారని దుయ్యబట్టారు. మహిళల మాంగల్యాలు తెంపిన జగన్ మహిళా ద్రోహి అని దుయ్యబట్టారు. పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని రక్షిస్తున్న వ్యక్తి, చెల్లికి ఆస్తిలో భాగమివ్వని జగన్‌రెడ్డి మహిళా పక్షపాతి ఎలా అవుతాడని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సునీత ప్రశ్నించారు.

నిత్యావసరాల ధరలు పెంచి 57నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.3లక్షల భారం మోపిన జగన్ ఇచ్చేది గోరంత.. దోచేది కొండంత, ప్రచారం మాత్రం చెప్పలేనంత అని ఎద్దేవా చేశారు. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీ రూ.5లక్షలకు వర్తింపజేస్తే, దాన్ని జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కుదించి దారుణంగా మోసం చేశాడన్నారు. జగన్ సర్కారు ఇస్తున్నట్టు చెప్పుకుంటున్న ఆ 3 లక్షల వడ్డీ భారాన్ని కేంద్రం భరిస్తోంది తప్ప జగన్ ఇచ్చేది కాదన్నారు.

ఉచితంగా ఇళ్లిస్తానని నమ్మించిన జగన్, ఓటీఎస్ పేరిట ఒక్కో మహిళ నుంచి 30వేల వరకూ బలవంతంగా వసూలు చేశాడు. సెంటుపట్టాలో ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లూ లబ్ధిదారులకు ఇవ్వలేదని మండిపడ్డారు. చంద్రన్న అధికారంలోకి వచ్చివుంటే మొదటి ఏడాది నుంచే ఇళ్లు ఇచ్చి ఉండేవారన్నారు. పెళ్లి కానుక పథకానికి కఠిన నిబంధనలు అమలు చేయడం వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరనినష్టం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో అంగన్వాడీల జీతాలు రూ.6,300 పెంచగా, జగన్ పెంచింది కేవలం వెయ్యి మాత్రమే అన్నారు.

చంద్రబాబు అధికారంలోకి వచ్చినపుడు 2014 ఏప్రిల్ 1కి డ్వాక్రా సంఘాల ఎన్‌పీఏ 10.33 శాతం ఉంటే, 2019 ఏప్రిల్ 1కి 1.56 శాతానికి తగ్గించిన ఘనత చంద్రబాబుదని, కానీ 18శాతం అంటూ జగన్



రెడ్డి నిస్సిగ్గు రాతలు రాయించటం వాస్తవం కాదా అని నిలదీశారు? ఎన్సీఆర్బీ లెక్కలప్రకారం 2022లో మహిళలపై 25,503 నేరాలు జరిగాయని, 601 అత్యాచారాలు, 180 అత్యాచార యత్నం ఘటనలు వెలుగు చూశాయన్నారు.

జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతంవుంటే, ఏపీలో 96.2 శాతం నమోదు కావడం మహిళా భద్రతలో జగన్‌రెడ్డి డొల్లతనాన్ని తేటతెల్లం చేస్తుందన్నారు. వైసీపీ పాలనలో 30,196మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2021 మహిళల అదృశ్యం ఘటనలు 43.45 శాతం, చిన్నారుల అదృశ్యం ఘటనలు 53.61శాతం పెరిగాయన్నారు.

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 57నెలల్లో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో మూడోవంతు ఆంధ్రలోనే జరగడాన్ని చూస్తే, దిశా చట్టం అమలు ప్రచారార్భాటానికే పరిమితమైంది. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ కారణాలు కాదా? అని ప్రశ్నించారు. జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్యవున్న 12.6 శాతం బాలికలు గర్భం దాలుస్తున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది.ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447 మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో దేశంలోనే ఏపీ రెండో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమాన్ని భూతద్దంలో చూపించటం తప్ప వైసీపీ సర్కారు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రం పరిస్థితి ఇలావుంటే మహిళలను ఉద్ధరించానని జగన్‌రెడ్డి చెప్పుకోవడం ఆత్మవంచన అని పరిటాల సునీత తన ప్రకటనలో మండిపడ్డారు.

# అడుగడుగునా అనంతపురానికి అన్యాయం

● పాదయాత్ర హామీల్లో ఏ ఒక్కటి అమలుచేయని జగన్ ● చాగల్లు ముంపు బాధితులను ఆదుకుంటామన్న హామీ ఏమైంది?

## జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 21




(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

దేశంలోనే అత్యంత దుర్భిక్ష ప్రాంతంగా ఉన్న అనంతపురం జిల్లాకు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలయ్యాయి. పాదయాత్ర సమయంలో ఇచ్చిన 47 హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు జగన్ తీవ్ర అన్యాయం చేశారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తానన్న హామీని గాలికొదిలేయడంతో అనంతపురం ప్రజలు పొట్టచేత బట్టుకొని పొరుగు రాష్ట్రానికి వలసలు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు. చంద్రబాబు హయాంలో కియా ఫ్యాక్టరీని రప్పించి ఉద్యోగాల పంట పండిస్తే... జె-గ్యాంగ్ కమీషన్ల కోసం జాకీ పరిశ్రమను రాష్ట్రం నుంచి తరిమేసి వేలాదిమంది నిరుద్యోగుల పొట్టగొట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు తప్ప కనీసం మరమ్మతులకు కూడా జగన్మోహన్‌రెడ్డి దిక్కుమాలిన ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. శింగనమల నియోజకవర్గం చాగల్లు రిజర్వాయర్ ముంపుబాధితులను ఆదుకుంటామని, పెన్నానదిపై బ్రిడ్జి నిర్మిస్తామన్న హామీలను గాలికొదిలేశారు. రాప్తాడు నియోజకవర్గంలో లక్షఎకరాలకు సాగునీరుఅందిస్తామని చెప్పి, ఒక్క ఎకరాకు కూడా అదనంగా నీరు అందించలేకపోయారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఇవిబీఆర్ డ్యామ్ ద్వారా ఇప్పేరుకు, మద్దిలాపురానికి నీళ్లు ఇస్తామని హామీని పట్టించుకోలేదు. పుట్టపర్తిని ఐటీ హబ్‌గా మారుస్తామని, బుక్కపట్నం-కొత్త చెరువును కలుపుతూ రింగ్ రోడ్డు వేస్తామన్న హామీని అటకెక్కించారు. అమడగుర్రు మండలంలో 10వేల ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని పట్టించుకోలేదు. తాడిపత్రిలో గ్రానైట్, కడపస్టోన్ ఫ్యాక్టరీల రాయల్టీని తగ్గిస్తామని, తాడిపత్రిలో గ్రానైట్, కడపస్టోన్ ఫ్యాక్టరీలకు కరెంట్ ఛార్జీలు యూనిట్ 3.70కి ఇస్తామని మాటతప్పి మడమతిప్పారు. అడుగడుగునా జగన్‌చేతిలో వంచనకు గురైన అనంతపురం ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

### ఉమ్మడి అనంతపురం జిల్లా

| | |
|---|---|
| జగన్ ఇచ్చిన హామీలు | - 47 |
| పూర్తిగా అమలైనవి | - 0 |
| పాక్షికంగా అమలైనవి | - 0 |
| అమలు చేసిన హామీల శాతం | - 0% |

| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | గుంతకల్లు నియోజకవర్గం - 5-12-2017 | |
| 1. | గుత్తి మున్సిపాలిటీ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లిస్తాం | అమలు కాలేదు |
| 2. | గుత్తి ఉర్దూ స్కూలులో పిల్లలకు వంట పని చేస్తున్న ఆయాలకు సకాలంలో జీతాలు ఇస్తాం | అమలు కాలేదు |
| 3. | బసినేపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం | అమలు కాలేదు |
| 4. | బలరాం అనే వ్యక్తికి వైద్య ఖర్చుల కోసం అయ్యే 14 లక్షలు వైసీపీ నేతలు భరిస్తారని హామీ | అమలు కాలేదు |
| | శింగనమల నియోజకవర్గం - 07.12.2017 | |
| 5. | నియోజకవర్గంలో సకాలంలో సాగునీరు అందిస్తా | అమలు కాలేదు |
| 6. | హెచ్ఎల్ సీ పూర్తి చేసి నీరు అందిస్తా | అమలు కాలేదు |
| 7. | నియోజకవర్గంలో పంటలు ఎండిపోకుండా చూస్తా | అమలుకాలేదు |
| 8. | చాగల్లు రిజర్వాయర్ ముంపు గ్రామాల బాధితులను ఆదుకుంటాను | అమలు కాలేదు |
| 9. | పెన్నా నది మీద బ్రిడ్జి నిర్మిస్తాం | అమలు కాలేదు |
| 10. | రేషన్ షాపుల్లో అన్ని సరుకులు ఇస్తాం | అమలు కాలేదు |
| 11. | శింగనమల నియోజకవర్గానికి సాగునీటిని ఇస్తాం | అమలు కాలేదు |
| 12. | శింగనమలకు నీటికోసం హెచ్ ఎల్ సి పూర్తిచేస్తాం | అమలు కాలేదు |
| 13. | కరవు మండలాలు ప్రకటించే విధానం మారుస్తాం | అమలు కాలేదు |
| 14. | బీసీలకు 100 టికెట్లు ఇస్తాం | అమలు కాలేదు |
| 15. | వృత్తి ఫెడరేషన్లకు జియో ట్యాగ్‌లు | అమలు కాలేదు |
| 16. | జీవో నెం.13 జారీ చేసి యూనిట్ కాస్ట్ 30 లక్షలు ఇస్తాం | అమలు కాలేదు |
| 17. | అనంతలో 6 సీట్లు బీసీలకు ఇస్తాం | అమలు కాలేదు |
| 18. | చనిపోయిన ప్రతి గొర్రెకు రూ.8వేలు ఇస్తాం | అమలు కాలేదు |
| | రాప్తాడు నియోజకవర్గం - 13-12-2017 | |
| 19. | హంద్రీ నీవా నుంచి లేదా పీఆర్ నుంచి పిల్ల కాలువలు ఖచ్చితంగా తీయిస్తాం | అమలు కాలేదు |
| 20. | రాప్తాడు నియోజకవర్గంలో లక్ష ఎకరాలు సాగులోకి తీసుకువచ్చి మీ అందరినీ సంతోషపరుస్తాం | అమలు కాలేదు |
| 21. | ఎవరికీ అన్యాయం జరగకుండా మళ్లీ రీసర్వే చేయించి ప్రతి ఒక్కరికి టైటిల్డ్ డాక్యుమెంట్స్ ఇస్తాం | అమలు కాలేదు |
| 22. | హంద్రీనీవా, పీఏబీఆర్ ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం | అమలు కాలేదు |
| 23. | సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో అవినీతి లేకుండా చేస్తాం | అమలు కాలేదు |
| 24. | ఎవరైనా రాజకీయ నాయకుడు మైకు పట్టుకుని ఏదైనా చెప్పి, ఆ పని చేయకపోతే తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పదవికి రాజీనామా చేసి ఇంటికి వెళ్లాలి | అమలు కాలేదు |

| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | ధర్మవరం నియోజకవర్గం - 18-12-2017 | |
| 25. | గుండె జబ్బులు, నరాల జబ్బులు, కిడ్నీ, మూగ, చెవుడు, క్యాన్సర్ జబ్బులు వచ్చినా, పిల్లల ఆపరేషన్ కు రూ.3 లక్షలు- రూ.4 లక్షలు ఖర్చయ్యే పరిస్థితి - ఈ పరిస్థితులు మారుస్తాం | అమలు కాలేదు |
| 26. | ఒక వారం ఏదైనా జ్వరం వచ్చి ఇంట్లో పడుకుంటే వాళ్లకు రూ.2వేలు పెన్షన్ | అమలు కాలేదు |
| 27. | అన్ని మసీదుల ఇమామ్ లకు రూ.10వేలు, మౌజామ్ లకు రూ.5వేలు ఇస్తాం | అమలు కాలేదు |
| 28. | పక్షవాతం వచ్చిన వారికి 3వేలు పెన్షన్ | అమలు కాలేదు |
| 29. | ముస్లిం సోదరులకు రిజర్వేషన్లపై అందరితో చర్చలు జరిపి, మీతోనే కమిటీ ఏర్పాటు చేయించి, ఖచ్చితంగా అమలు చేస్తాం | అమలు కాలేదు |
| | ఉరవకొండ నియోజకవర్గం - 11-12-2017 | |
| 30. | ఉరవకొండలో పేదవారి ఇళ్లకు వైఎస్ కేటాయించిన 88 ఎకరాలు ఇస్తాం | అమలు కాలేదు |
| 31. | ఇవిబీఆర్ డ్యామ్ ద్వారా ఇప్పేరుకు, మద్దిలాపురానికి నీళ్లు ఇస్తాం | అమలు కాలేదు |
| | పుట్టపర్తి నియోజకవర్గం - 21-12-2017 | |
| 32. | పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు నింపుతాం | అమలు కాలేదు |
| 33. | పుట్టపర్తిని ఐటీ హాబ్ గా మారుస్తాం | అమలు కాలేదు |
| 34. | బుక్కపట్నం-కొత్తచెరువును కలుపుతూ రింగ్ రోడ్డు వేస్తాం | అమలు కాలేదు |
| 35. | బుక్కపట్నం డిగ్రీ కళాశాల ఏర్పాటు | అమలు కాలేదు |
| 36. | అమడగుర్రు మండలంలో 10వేల ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు | అమలు కాలేదు |
| | తాడిపత్రి నియోజకవర్గం - 06-12-2017 | |
| 37. | బొగ్గు కొనుగోళ్లలో అవినీతి లేకుండా చూస్తాం | అమలు కాలేదు |
| 38. | రేషన్‌లో వేలిముద్రల సమస్యలు తొలగిస్తాం - వేలిముద్రలు పడకపోయినా రేషన్ ఇస్తాం | అమలు కాలేదు |
| 39. | చాగల్లు, పెండేకల్లు ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేస్తాం | అమలు కాలేదు |
| 40. | తుంగభద్ర హైలెవల్ కెనాల్ ద్వారా ఐదు నెలలు నీరు అందిస్తాం | అమలు కాలేదు |
| 41. | హంద్రీనీవా ప్రాజెక్టులో పిల్ల కాలువలు తవ్వి లక్షా 20వేల ఎకరాలకు ఇవ్వొచ్చు. | అమలు కాలేదు |
| 42. | ప్రభుత్వ ఖర్చులతో ప్రైవేటు విమానం ఎక్కను | అమలు కాలేదు |
| 43. | తాడిపత్రిలో గ్రానైట్, కడపస్టోన్ ఫ్యాక్టరీల రాయల్టీని తగ్గిస్తాం | అమలు కాలేదు |
| 44. | తాడిపత్రిలో గ్రానైట్, కడపస్టోన్ ఫ్యాక్టరీలకు కరెంట్ ఛార్జీలు యూనిట్ 3.70కి ఇస్తాం | అమలు కాలేదు |
| 45. | బేతంచర్ల నాపరాయి పరిశ్రమలను పునరుద్ధరిస్తాం | అమలు కాలేదు |
| 46. | క్యాన్సర్ కీమో థెరపీ ఎన్నిసార్లైనా చేయించుకునే అవకాశం కల్పిస్తాం | అమలు కాలేదు |
| 47. | అవ్వా,తాతలకు బీపీ, షుగర్ టాబ్లెట్లు ఇస్తాం | అమలు కాలేదు |

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

నీలివార్త

# జగన్‌రెడ్డి గారికి స్టార్ క్యాంపెయినర్లు లేరా?

### నిప్పులాంటి నిజం

- బూతుల మంత్రులు కొడాలి, అంబటి, రోజాలు స్టార్ క్యాంపెయినర్లుకాదా?
- మెంటల్ కృష్ణ, కామ పిశాచి రామ్‌గోపాల్, నగ్న స్టార్ శ్రీరెడ్డి స్టార్ కాంప్యెయినర్లు కాదా?
- వ్యక్తిగత స్వార్థానికో, ఎదుటివారిపై గుడ్డి ద్వేషంతోనో మేధస్సును అమ్ముకొని అబద్ధాల కాలుష్యాన్ని వెదజల్లుతున్న కొమ్మినేని లాంటి మేధావులు స్టార్ క్యాంపెయినర్లు కాదా?
- సాక్షి మీడియా, టీవీ9, ఎన్‌టివి లాంటి మెజార్టీ చానళ్లు మీ స్టార్ క్యాంపెయినర్లు కాదా?
- 150 ప్యాకేజీ యూట్యూబ్ చానళ్లు మీ స్టార్ క్యాంపెయినర్లు కాదా?
- ప్రభుత్వనిధులు(ప్రజాధనం) వేల కోట్లు వెదజల్లి కోటి 50లక్షల బుక్‌లెట్స్ ముద్రించి ఇంటింటికీ పంచే లక్షాలాది వాలంటీర్లు వైకాపా స్టార్ క్యాంపెయినర్లు కాదా?
- వందల కోట్ల ప్రభుత్వ ధనంతో ప్రభుత్వ యాడ్స్ పేరుతో మీ ఒక్కరి బొమ్మనే ముద్రించి ప్రచారం చేసుకోవడం స్టార్ క్యాంపెయినింగ్ కాదా?
- ప్రభుత్వ ధనంతో ప్రభుత్వ కార్యాలయాలకు, పాస్ పుస్తకాలు, కుల సర్టిఫికేట్లపై మీ బొమ్మ వేసుకోవడం స్టార్ క్యాంపెయినింగ్ కాదా?
- ప్రతి పథకానికి, మీపేరు, మీ తండ్రి పేరు పెట్టుకోవడం స్టార్ క్యాంపెయినింగ్ కాదా?
- వేల కోట్ల ప్రజాధనం మీ వ్యక్తిగత పేరు, ప్రచారం కోసం తగలేస్తూ ఎదుటి వారి స్టార్ క్యాంపెయినర్లపై పడి ఏడవడం ఎవర్ని మోసం చేయడానికి?
- దగాపడ్డ ఎస్, ఎస్‌టి, బిసి, మైనార్టీలందరూ టీడీపీ స్టార్ క్యాంపెయినర్లే..
- ధరల భారం మోయలేని, నాసిరకం మద్యంతో భర్తల్ని కోల్పోయి తాళిబొట్లు తెగిపడుతున్న మహిళలు, జాబ్ లెస్ క్యాలెండర్‌తో దగాపడ్డ యువత, రివర్స్ పిఆర్‌సికి బలైన ఉద్యోగ, కార్మికులు, ఫీజు రియంబర్స్‌మెంట్ కోల్పోయిన విద్యార్థు లందరూ టీడీపీ స్టార్ క్యాంపెయినర్లే...



- ఇంకానా... ఇకపై నమ్మరు మీ మోసకారి మాటలు జగన్‌రడ్డిగారు.

చైతన్యరథం

# దీర్ఘాయుష్మాన్‌భవ

- లోకేష్‌కు పార్టీ నేతల ఆశీస్సులు
- టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా యువనేత జన్మదిన వేడుకలు
- పేదలకు బడ్డీ కొట్లు అందజేత
- జగన్‌రెడ్డి ఆటవిక పాలనపై లోకేష్ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు: కళావెంకట్రావ్



అమరావతి: యువనేత లోకేష్ కలకాలం వర్థిల్లాలని, భవిష్యత్‌లో టీడీపీకి సమర్థ నాయకత్వం అందించాలని పార్టీ నేతలు ఆకాంక్షించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో 1100 కేజీల భారీ బర్త్ డే కేక్‌ను కట్ చేశారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రులు కిమిడి కళావెంకట్రావు, నక్కా ఆనంద్‌బాబు, కాలవ శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, తదితర టీడీపీ సీనియర్ నేతలు హాజరయ్యారు. వేడుకల్లో ఈ భారీ కేక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనేక మంది ఈ కేక్‌ను సందర్శించారు.

ఆ సందర్భంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కళావెంకట్రావు మాట్లాడుతూ లోకేష్ జన్మదినోత్సవం నాడు పేదలు వారి సొంతకాళ్లపై వారు నిలబడేలా వారికి బడ్డీ కొట్లు అందచేయడం చాలా ఆనందం కలిగించిందన్నారు. రాబోయే తరాలకు కాబోయే నాయకుడు లోకేష్, ఆయన ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో కలకాలం వర్థిల్లాలి. రాబోయే కాలంలో పార్టీని సమర్థవంతంగా ముందుకు నడపాలని కోరుకుంటున్నాను. గత పదేళ్ల నుంచి లోకేష్ చాలా కష్టపడి పనిచేస్తున్నారు. తండ్రిలోని కష్టపడే తత్వం, తాతలోని పట్టుదల లోకేష్ బాబులో పుష్కలంగా ఉన్నాయి. జగన్‌రెడ్డి ఆటవిక పాలనపై లోకేష్ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. జగన్‌రెడ్డి పాలనలో రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులను హరిస్తున్నసమయంలో యువగళంతో ఆ హక్కులను తిరిగి ప్రజలకు అందించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి కృషిచేశారు. జగన్ రెడ్డి ప్రజాస్వామ్యానికి వేసిన తాళాలను పగులగొట్టి హరిజన, గిరిజనుల కోసం గొంతు విప్పిన యువ నేత లోకేష్, 227రోజులు, 3000కి.మీలకు పైగా యువగళంతో ప్రజలతో మమేకమై ప్రజాస్వామ్యానికి జగన్ రెడ్డి విధించిన దాస్యశృంఖలాలను లోకేష్ పగులగొట్టిన తీరును అభినందించక తప్పదు. అమెరికా సైన్యం 50 లక్షలైతే... తెలుగుదేశం సైన్యం 60లక్షలు... అటువంటి సైన్యాన్ని టీడీపీ ప్రధాన కార్యదర్శిగా లోకేష్ ఎంతో విజయవంతంగా నడిపిస్తున్నారు. పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రిగా లోకేష్ రాష్ట్రంలో 30వేల కి.మీ రోడ్లువేశారు. కానీ,నేడు జగన్‌రెడ్డి ప్రభుత్వం 3కి.మీ కూడా వేయలేని దుస్థితి అని కళావెంకట్రావు విమర్శించారు.

**రాబోయే 40 ఏళ్లకు కాబోయే నాయకుడు లోకేష్: ఆనంద్‌బాబు**

యువనేత లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక నేత కొమ్మారెడ్డి కిరణ్ పేదలకు బడ్డీ కొట్లు తయారుచేసి పంచడం చాలా ఆనందదాయకమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు అన్నారు. లోకేష్ పోరాట పటిమ చూసి వైకాపా నేతలకు కంటిమీద కునుకు రావడం లేదు. సైకో పాలనపై మొక్కవోని పట్టుదలతో పోరాటం చేస్తూ యువతకు లోకేష్ మార్గదర్శకంగా నిలిచారు. యువ గళంతో రాష్ట్రవ్యాప్తంగా యువతలో ఉత్తేజాన్ని నింపారు. లోకేష్‌పై అధికార పార్టీ నేతలు చేసిన విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టారు. యువగళంతో అన్ని వర్గాల ప్రజలకు దగ్గరయ్యారు. తెలుగుదేశం పార్టీకి రాబోయే 40 ఏళ్లకు సమర్థవంతమైన నాయకుడు లోకేషే. తెలుగుదేశం సామాన్య కార్యకర్త నుంచి అధినేత వరకు సైకో రెడ్డి పెట్టిన అక్రమ కేసులు, వేధింపులు, అణచివేతలను లోకేష్ ఎదుర్కొన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా యువనేత క్రియాశీల పాత్ర పోషించబోతున్నారు. ఆయనకు మనందరి మద్దతు సంపూర్ణంగా అందించాలని కోరుకుంటున్నానని ఆనంద్‌బాబు అన్నారు.

**టీడీపీకి లోకేష్ ఒక ఆశాకిరణం: పిల్లి మాణిక్యాల రావు**

వైకాపా నాయకులు చేసిన అనేక దుష్ప్రచారాలను తిప్పికొడుతూ లోకేష్‌పై సమర్థ నాయకుడిగా తనని తాను తీర్చిదిద్దుకున్నారని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు అన్నారు. గత ఐదేళ్లుగా ఎన్నో సంక్షోభాలను సోపానాలుగా మార్చుకుని అధికారపార్టీ దుర్మార్గాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన యువనాయకుడు లోకేష్ అని కొనియాడారు. యువగళంతో యువతకు ఒక సంకల్పాన్ని సాకారం చేసేందుకు ఎంతో కృషి చేశారు. నిరాశ, నిస్పృహలతో ఉన్న యువతకు మార్గనిర్దేశం చేశారన్నారు.





యువనేత కొమ్మారెడ్డి కిరణ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన 1100 కిలోల కేక్ కట్ చేసిన అనంతరం పేదలకు బడ్డీ కొట్లు అందజేత

## లోకేష్ జీవితం నేటి యువతరానికి ఆదర్శం

- శ్లాఘించిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు
- తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



అమరావతి: యువనేత లోకేష్ జీవితం నేటి యువతకు ఆదర్శమని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ.. నారా లోకేష్ జీవితం నేటి యువతరానికి ఆదర్శమని, కృషి, పట్టుదలతో ప్రజల నుంచి నాయకుడిగా ఎదిగిన ఘనత లోకేష్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలే తన కుటుంబంగా భావించి 3,200 కిలోమీటర్లకు పైగా ప్రజాగళమే తన గళమై ముందుకు సాగి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కార్యకర్తల సంక్షేమ నిధి సృష్టికర్తగా నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సంక్షేమాన్ని భుజానికెత్తుకొని వేలాది మంది కార్యకర్తలను ఆదుకోవడమే కాక.. వారిలో మనోధైర్యాన్ని నింపారన్నారు. పంచాయతీ రాజ్ మంత్రిగా గ్రామాల్లో 23వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, ఎల్ఈడీ బల్బులతో పాటు, గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరోవైపు ఐటీ శాఖ మంత్రిగా పెట్టుబడులు, కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయడంకా మోగించడం ఖాయమని చినబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్, నియోజకవర్గ అధ్యక్షులు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

### వైసీపీ ప్రభుత్వంపై రఘురామ పిల్..

## విచారణ వచ్చే 12కు వాయిదా




అమరావతి: వైసీపీ ప్రభుత్వ విధానాలపై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరుతూ ఎంపీ రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిల్‌పై విచారణను ఏపీ హైకోర్టు ఫిబ్రవరి 12కి వాయిదా వేసింది. ఈలోపు వ్యాజ్యం విచారణ అర్హతపై కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రతివాదులకు వెసులుబాటు ఇచ్చింది. కౌంటర్లపై రిప్లై వేయాలని పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పిల్ విచారణార్హతపై ఫిబ్రవరి 12న వాదనలు వింటామని స్పష్టం చేసింది.

## లోకేష్‌పై సీఐడీ పిటిషన్ విచారణ 30కి వాయిదా

విజయవాడ:టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను అరెస్టు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు లో మంగళవారం విచారణ జరిగింది. రెడ్‌బుక్‌లో ప్రభుత్వాధికారుల పేర్లు ఉన్నాయని బెదిరిస్తూ 41 ఏ నిబంధనలకు విరుద్ధంగా లోకేష్ వ్యవహరిస్తున్నారని సీఐడీ పిటిషన్‌లో పేర్కొంది. అధికారులను లోకేష్ బెదిరిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొంది. ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 30వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

చైతన్యరథం

### అరాచక పాలన బాధితులందరూ స్టార్ క్యాంపెయినర్లే

# అక్కచెల్లెమ్మల్ని ఐదేళ్లుగా మోసగిస్తూనే ఉన్నావుగా!

## జగన్‌రెడ్డిపై ఆనంద్‌బాబు ఫైర్

- వచ్చే ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పడానికి మహిళలు సిద్ధం
- డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించి, వారిని పాలనలో భాగస్వాముల్ని చేసింది టీడీపీనే
- మహిళలకు ఆస్తిలో సమానహక్కు, రాజకీయాల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించింది తెలుగుదేశమే
- ఐదేళ్లలో చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రూ.24,669 కోట్లు అందించారు
- మహిళలకు ఇదిచేశానని చెప్పుకోలేని దుస్థితిలో జగన్‌రెడ్డి
- డ్వాక్రామహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ స్టార్ క్యాంపెయినర్లే
- దమనకాండకు గురైన దళితులు, కుటుంబాలను పోగొట్టుకున్న మైనారిటీలు స్టార్ క్యాంపెయినర్లే



అమరావతి: జగన్‌రెడ్డి అక్కచెల్లెమ్మలను మోసగించడానికి ఉరవకొండలో కొత్త అబద్ధాలు చెప్పాడని, పిక్కటి చిరునవ్వుతో రాష్ట్రంలోని కోటిమందికి పైగా డ్వాక్రామహిళల్ని గత ఐదేళ్లుగా వంచిస్తూనే ఉన్నాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. త్వరలో జరగబోయే ఎన్నికలు తనకు, తన ప్రభుత్వానికి చివరి ఎన్నికలని ముఖ్యమంత్రే నోరు జారాడని ఎద్దేవా చేశారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దింపే ఎన్నికల క్రతువులో జగన్‌రెడ్డి బాధితులందరూ స్టార్ క్యాంపెయినర్లే అని స్పష్టం చేశారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాటాడుతూ బటన్ నొక్కితే నేరుగా అక్కచెల్లెమ్మల అకౌంట్లలోకి డబ్బులు పడుతున్నాయని జగన్ చెబుతున్నాడు.. కానీ వాస్తవంగా జగన్‌రెడ్డి ఇచ్చే సొమ్ముకంటే అధికంగానే ఆయన ప్యాలెస్‌కు చేరుతోందని విమర్శించారు. అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన వ్యక్తి,ఇప్పుడు రాష్ట్రంలో మద్యంవ్యాపారం చేస్తున్నది నిజం కాదా? పేదల ప్రాణాలతో, మహిళల జీవితాలతో ఆటలాడుతున్నది వాస్తవం కాదా? మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు, డ్వాక్రా సంఘాల్ని సృష్టించింది చంద్రబాబునాయుడని ప్రపంచ మంతా తెలుసు. కోటిమందికి పైగా మహిళలు డ్వాక్రా సభ్యులుగా ఉండి లబ్ధిపొందుతున్నారంటే, అందుకు కారణం చంద్రబాబు దూరదృష్టేనని ఆనంద్‌బాబు అన్నారు.

### చంద్రబాబు ఐదేళ్లలో డ్వాక్రా మహిళలకు ఇచ్చింది రూ.24,669 కోట్లు

డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీచేస్తానని చెప్పి.. చంద్రబాబు చేయలేదని, తానే వారిని ఉద్ధరించానని జగన్‌రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడు. చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేనాటికి మొత్తం రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా రుణాలు రూ.13,655 కోట్లు. అప్పుడు మొత్తం 85లక్షల మంది డ్వాక్రా మహిళలుంటే,వారికి మూడు విడతల్లో రూ.10 వేల చొప్పున మొత్తం రూ.8,500 కోట్లు చంద్రబాబు రుణమాఫీ చేశారు. 2018-19లో చంద్రబాబు 'పసుపు-కుంకుమ' కింద రూ.10 వేలకోట్లు ఒకేసారి డ్వాక్రా మహిళలకు అందించారు. వడ్డీ రాయితీ కింద రూ.2,514 కోట్లు చెల్లించారు. మొత్తంగా చంద్రబాబు ఏ రూపంలో అయితేనేమి రూ.24,669 కోట్లు డ్వాక్రా మహిళలకు చెల్లించారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేనాటికి ఉన్న రుణాలు మొత్తం రూ.13,655 కోట్లు అయినా కూడా అంతకు మించి చంద్రబాబు డ్వాక్రా మహిళలకు అందించారు. ఈ చెల్లింపులకు సంబంధించిన లెక్కలన్నీ ప్రభుత్వం వద్దే ఉన్నాయి. కానీ జగన్మోహన్‌రెడ్డి వాస్తవాలు ఒప్పుకోడు. అడ్డగోలుగా నోరేసుకొని అవలీలగా అబద్ధాలు చెబుతాడు. ప్రజలకు వాస్తవాలు చెప్పే మీడియా సంస్థల్ని, వ్యక్తుల్ని కూడా అంతే అడ్డగోలుగా దూషిస్తాడు. ఈ విధంగా నోటికి పనిచెప్పి వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాడు. డ్వాక్రా సంఘాలు ఈయనే సృష్టించినట్టు.. ప్రజలకు అన్నీ ఈయనే ఈ నాలుగేళ్లలో చేసేసినట్టు, అంతకు ముందు ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి అసలేమీ చేయలేదన్నట్లు జగన్‌రెడ్డి మాట్లాడుతున్నాడని ఆనంద్‌బాబు తప్పుబట్టారు.

### జగన్ రెడ్డి బాధితులందరూ స్టార్ క్యాంపెయినర్లే

పింఛన్లు తీసుకొచ్చిందే స్వర్గీయ ఎన్టీఆర్. ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు తొలుత పింఛన్లు అందించింది టీడీపీ ప్రభుత్వమే. రూ.60ల పింఛన్ రూ.75లు అయితే.. తర్వాత దాన్ని రూ.200లకు చంద్రబాబు పెంచారు. మరలా ఆయనే రూ.200ల పింఛన్‌ను రూ.2 వేలకు పెంచారు. ఈ జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే రూ.3వేల పింఛన్ అందిస్తానని చెప్పి, వృద్ధులు.. వికలాంగులు..వితంతువుల్ని మోసగించాడు. రూ.250 చొప్పున పెంచుకుంటూ ఈనెలలో రూ.3వేలు ఇచ్చాడు. అదికూడా సక్రమంగా చెల్లించలేదు. ఇలాంటి మోస పుచర్యలతో ప్రజల్ని వంచించి, ఇంకా సిగ్గులేకుండా ప్రజలే నా స్టార్ క్యాంపెయినర్లు అంటున్నాడు. జగన్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్లు ప్రజలు కాదు.. ఆయన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా దోపిడీ చేసిన వారు. అలానే జగన్‌రెడ్డి పాలనలో అడుగడుగునా అవమానాలకు గురై, శిరోముండనాలు కానుకలుగా పొందిన దళితులు.. జగన్‌కు వ్యతిరేకంగా జరిగే ఎన్నికల యుద్ధంలో స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరించ బోతున్నారు. కోడికత్తి శ్రీను, అతని కుటుంబం స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేయనుంది. అబ్దుల్ సలాం.. అబ్దుల్ సత్తార్ కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు, మైనారిటీలు ప్రధాన క్యాంపెయి నర్లుగా పనిచేస్తారు. జగన్ రెడ్డి కల్తీ మద్యానికి బలైన లక్షలాది కుటుంబాలు కూడా స్టార్ క్యాంపెయినర్లుగా చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. వీళ్లందరికంటే ప్రధా నంగా జగన్‌రెడ్డి గెంటేసిన సొంతపార్టీ నేతలే అతనికి వ్యతిరేకంగా వచ్చే ఎన్నికల్లో ప్రధాన స్టార్ క్యాంపెయినర్లుగా ప్రచారం చేయబోతున్నారు. 5ఏళ్ల అరాచక పాల నలో జగన్‌రెడ్డి బాధితులే స్టార్ క్యాంపెయినర్లుగా రాబోతున్నారు. రోజులు లెక్కబెట్టుకోవడమే జగన్‌రెడ్డికి మిగిలింది.ఇంకా 78రోజులే అతనికి మిగిలిందని ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

### ఓటమి భయంతో నాటకాలు

జగన్‌రెడ్డి మాట్లాడితే సింగిల్‌గా పోటీచేస్తాను అంటాడు.. అంత దమ్ము, ధైర్యం ఉంటే తన పార్టీలో గెలిచిన అభ్యర్థుల్ని ఎందుకు మారుస్తున్నాడు? ఓటమి భయంతో మార్పులుచేస్తూ.. బీసీ,ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల్ని పక్కనపెడుతూ నాటకాలు ఆడుతున్నాడు.ప్రజల తరిమికొడతారని అర్థమయ్యే జగన్‌రెడ్డి ఇప్పటికీ నిస్సిగ్గుగా టీడీపీ, జనసేనపై ప్రసార మాధ్యమాలపై, గిట్టనివారిపై విషం కక్కుతున్నాడని ఆనంద్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇన్నేళ్లలో మహిళలకు ఇది చేశానని చెప్పుకోలేని దుస్థితి జగన్‌ది

ఇన్నేళ్లలో మహిళలకు తాను చేసింది ఏంటో చెప్పుకోలేని దుస్థితిలో జగన్‌రెడ్డి ఉన్నాడు. మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించింది తెలుగుదేశం. రాజకీయాల్లో వారికి 9శాతం రిజర్వేషన్లు, సామాజికంగా 33శాతం రిజర్వేషన్లు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. వారి విద్యకోసం విద్యాలయాలు నిర్మించింది తెలుగుదేశం పార్టీనే.జగన్‌రెడ్డి చెప్పే ఆసరా.. అమ్మఒడి ఆయనే తీసుకొచ్చాడా? అంతకు ముందు ఆ పథకాలు లేవా? తండ్రి అధికారం అడ్డుపెట్టుకొని ప్రజల సొమ్ము రూ.43వేల కోట్లు మింగేశాడని ఇప్పటికే జగన్ రెడ్డిపై ఈడీ, సీబీఐ విభాగాలు కేసులు నమోదు చేశాయి. 16 నెలలు జైల్లో ఉన్నాడు. ఇన్ని చేసి.. గత ఎన్నికల్లో ప్రజల్ని మోసగించి అధికారంలోకి వచ్చాక పదేపదే అబద్ధాలతో ఇంకా మోసగించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఒక్క ఛాన్స్ అన్నందుకు నమ్మి ఓట్లేసిన వారే జగన్‌రెడ్డిని మూకుమ్మడిగా తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యంగా రాష్ట్ర జనాభాలో సగమున్న మహి ళలు జగన్‌రెడ్డిపై, అతని ప్రభుత్వంపై చెప్పలేనంత ఆగ్రహంతో ఉన్నారని ఆనంద్‌బాబు చెప్పారు.

### టీడీపీ గేట్లు తెలిస్తే వైసీపీ ఖాళీయే

జగన్‌రెడ్డి నియంతృత్వ పోకడలు, అప్రజాస్వామిక విధానాలు తట్టుకోలేకనే వైసీపీకి ఆ పార్టీ నేతలు గుడ్ బై చెబుతున్నారు. మేం గేట్లు బార్లా తెరిస్తే వైసీపీ ఖాళీ కావడం తథ్యం. జగన్‌రెడ్డి ఓటమి ఒప్పుకున్నాడు కాబట్టే.. ఇప్పటికే 68 మంది సిట్టింగ్‌లను మార్చాడు. శ్రీ కృష్ణ దేవరాయలు ఒక్కడే కాదు.. మచిలీపట్నం ఎంపీ, మరో ఎంపీ సంజీవ్‌కుమార్ ఇంతకుముందే బయటకు వచ్చారని ఆనంద్‌బాబు తెలిపారు.

---

## జగన్‌ను గద్దె దింపే యుద్ధంలో సామాన్య ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు

### - జగన్‌కు సోమిరెడ్డి కౌంటర్

అమరావతి: ఉరవకొండ సభలో ముఖ్యమంత్రి జగన్ చెప్పిన స్టార్ క్యాంపెయినర్ల అంశంపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఈ రోజు జగన్ చెప్పింది 100 శాతం నిజం.. 2024 ఎన్నికలకు జనమే స్టార్ క్యాంపెయినర్లు అని ఎదురుదాడి చేశారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే ఎన్నికల యుద్ధంలో సామాన్య ప్రజలే స్టార్ క్యాపెంయినర్లు. జగన్‌ను నమ్మి మోసపోయిన ప్రతి నిరుద్యోగి ఒక స్టార్ క్యాంపెయినర్. దగా పడ్డ ప్రతి అన్నదాత ఒక స్టార్ క్యాంపెయినర్. ప్రభుత్వ బాదుడుతో



బలైన ప్రతి పేదవాడు ఒక స్టార్ క్యాంపెయినర్. అణిచివేతకు గురైన ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరుడు కూడా వైసీపీని కూల్చే స్టార్ క్యాంపెయినర్లు అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ ట్వీట్ చేశారు.

---

## నిండు నూరేళ్లు లోకేష్ వెలుగులీనాలి

### - ఎంఏ షరీఫ్, కాలవ శ్రీనివాసులు

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. టీడీపీ నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, టీడీపీ రాష్ట్ర సమాచార హక్కు విభాగం ఇన్‌ఛార్జ్ టీ గంగాధర్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి సృష్టికర్త నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఏ షరీఫ్, కాలవ




శ్రీనివాసులు హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ స్వాతి, కుప్పం రాజశేఖర్, కుమార్ చౌదరి, యాళ్ల కృష్ణ, డిజైనర్ శ్రీనివాస్, గుమ్మడి ప్రభాకర్, ఉన్నం నాగరాజు, అజీజ్, సంతోష్, మధు, సాయి, ఎలీషా, మాల్యాద్రి, మహేష్, శివయ్య, పర్వతనేని శ్రీనివాసరావు, విష్ణు, మనోజ్, రాం బ్రహ్మం, శిరీష, భారతి తదితరులు పాల్గొని వేడుకలు నిర్వహించారు.



## 30 లోపు డిమాండ్లు పరిష్కరించాలి

**- ప్రభుత్వానికి సర్పంచ్‌ల సంఘం హెచ్చరిక**

అమరావతి: నాలుగేళ్లుగా వైకాపా ప్రభుత్వం దొంగిలించిన రూ.8,629 కోట్ల పంచాయతీ నిధులను తిరిగి సాధించే వరకు పోరాడుతామని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. జనవరి 30వ తేదీలోపు సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించకుంటే రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. విజయవాడలో సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మండల పరిషత్, మున్సిపల్, కార్పొరేషన్ సమావేశాలను బహిష్కరించాలని తీర్మానించారు. గ్రామసభల ద్వారా ప్రభుత్వ అన్యాయాన్ని వివరించడంతోపాటు, కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు చేయాలని తీర్మానించినట్లు రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## లక్ష్మీనారాయణ పిటిషన్‌పై విచారణ 29కి వాయిదా

విజయవాడ: మాజీ ఐఏఎస్ లక్ష్మీనారాయణ పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 29కి వాయిదా వేసింది. చంద్రకాంత్ షా వ్యవహారంలో సీఐడీ సమర్పించిన డాక్యుమెంట్ల ప్రతులు కోరుతూ లక్ష్మీనారాయణ పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రకాంత్ షా అప్రూవర్‌గా మారిన విషయం తెలిసిందే.

## బీహార్ మాజీ సీఎం, దివంగత కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న

**శతజయంతి సందర్భంగా భారత అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించిన కేంద్రం**



న్యూఢిల్లీ: బీహార్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఆయన శతజయంతి సందర్భంగా మరణానంతరం దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించారు. కర్పూరి ఠాకూర్ 1924 జనవరి 24న జన్మించారు. బుధవారం ఆయన శతజయంతి నేపథ్యంలో బీహార్ ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. కర్పూరి ఠాకూర్ 1988 ఫిబ్రవరి 17న కన్నుమూశారు. ఆయన రెండుసార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేశారు. 1970 నుంచి 1971 వరకు మొదటిసారి, 1977 నుంచి 1979 వరకు రెండోసారి సీఎంగా పని చేశారు. బీహారీలు అతనిని జన్ నాయక్‌గా పిలుచుకుంటారు. ఉత్తర భారతంలోని వెనుకబడిన తరగతుల కోసం పోరాడుతూ సామాజిక న్యాయానికి పర్యాయపదంగా కర్పూరి ఠాకూర్ నిలిచారు. బీహార్ రాజకీయాల్లో ప్రభావవంతమైన వ్యక్తిగా మిగిలిపోయాడు. గోకుల్ ఠాకూర్, రామ్‌దులారీదేవి దంపతులకు ఆయన జన్మించారు. పితౌంఝియా అనే చిన్న గ్రామంలో జన్మించిన నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కర్పూరి ఠాకూర్ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.

## హైకోర్ట్ వద్ద ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

# టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రక్తదానం



అమరావతి: తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోయడంతో పాటు వరుసగా రెండో ఏడాది రక్తదాన, అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. తెలుగు ప్రజల శ్రేయస్సుకై నిరంతరం కృషిచేస్తున్న యువనేతకు లీగల్‌సెల్ నాయకులు,సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 184మంది న్యాయవాదులు రక్తదానం చేసి యువనేతకు శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ.. నేటి యువతకు నారా లోకేష్ స్ఫూర్తి అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిగా, నిరంతరం తెలుగు ప్రజలకు అండగా ఉంటూ ప్రజల్లో మనోధైర్యాన్ని లోకేష్ నింపారన్నారు.

మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర యువత బంగారు భవిష్యత్తుకై అలుపెరుగని పోరాటం చేసిన లోకేష్ బాబు రేపటి తరానికి ఒక దిక్సూచి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి లోకేష్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే అధికంగా ఉందన్నారు. ప్రస్తుతమున్న ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని గాలికి వదిలేసిందని అధికార పార్టీపై మండిపడ్డారు. లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు సమర్థవంతమైన నాయకుడిగా నారా లోకేష్ ఎదిగారన్నారు. అధికార పార్టీ చేస్తున్న దుర్మార్గాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్నారనే.. వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ పారా కిషోర్, కోశాధికారి దాసరి రవీంద్రబాబు, ఐటీడీపీ లీగల్ కో-ఆర్డినేటర్ రేవతి, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సెల్ ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు



అమరావతి: ప్రజానాయకుడు, ప్రజల సేవకుడు నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు, జాతీయ అధికార ప్రతినిధి, నారెడ్డి సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జగన్‌రెడ్డి దాష్టీకాలపై ఎదురులేని పోరాటం చేసిన యోధుడు నారా లోకేశ్ అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో దగా పడ్డ యువతకు ప్రతినిధిగా చేపట్టిన యువగళం పాదయాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. నారా లోకేశ్ పోరాట పటిమ రాష్ట్రంలోని యువతకు ఆదర్శప్రాయం. దేశంలో తొలిసారిగా కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన నాయకుడు లోకేశ్ మాత్రమే.

రాష్ట్రంలోని యువత జీవితాలను మార్చే నారా లోకేశ్ నాయకత్వంలో నడిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పని చేసే సిబ్బందికి నూతన వస్త్రాలు, స్వీట్లు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, వాసంశెట్టి సత్య, బీసీ సాధికార సమితి జోనల్ కోఆర్డినేటర్లు పూతి కోటేశ్వరరావు,తమ్మిశెట్టి రమాదేవి, తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, నరసింహులు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి, బీసీ సెల్ అధికారప్రతినిధి పేరేపి ఈశ్వర్, నగరాల సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ మరిపెడ తిరుమలేష్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బాలల ఆశ్రమంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- అనాధ పిల్లలకు భోజనం, పుస్తకాలు, నిత్యావసరాలు అందజేత
- ప్రతిఏటా ఇదే విధంగా లోకేష్ జన్మదిన వేడుకలు
- నాదెండ్ల బ్రహ్మం చౌదరి

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరి మానవీయ కోణంలో జరిపి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఉండవల్లి కరకట్ట సమీపంలోని చిగురు అనాధ ఆశ్రమంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించి తన ఉదారతను చాటుకున్నారు. ఆశ్రమంలోని 150మంది విద్యార్థులకు భోజనాలు, పుస్తకాలు, అందించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన నిత్యావసర వస్తువుల కిట్లు అందించారు. పిల్లలతో కాసేపు సరదాగా ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ...మా యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను పదిమందికి ఉపయోగపడేలా చేయాలని భావిస్తారన్నారు. ఆ బాటలోనే తల్లి దండ్రులు లేని నిరాశ్రయులైన పసిపిల్లల వద్ద జరిపి, వారి కళ్లల్లో ఆనందం చూడాలనే కాంక్షతో ఈ సంవత్సరం చిగురు ఆశ్రమంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించాం. ఏపీ రాజకీయాలు గతంలో టీడీపీ ముందు.. టీడీపీ తర్వాత అనే విధంగా ఉండేవి. కానీ పాదయాత్ర ముందు.. పాదయాత్ర తర్వాత అనే స్థాయికి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్పు తీసుకొచ్చిన ఘనత మా నాయకుడు నారా లోకేష్‌కు దక్కడం చాలా ఆనందంగా ఉంది. పాదయాత్ర తర్వాత వచ్చిన మొదటి జన్మదినాన్ని ప్రత్యేకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో చిగురు ఆశ్రమాన్ని ఎంచుకున్నాం. తల్లి దండ్రులు లేని పిల్లలైనప్పటికీ వాళ్లు చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలివి తేటలతో, చురుకుగా ఉన్నారు..వాళ్లలో చదువుకోవాలనే బలమైన కాంక్షకు బలాన్ని చేకూర్చేలా తమ వంతు సహాయసహకారాలు ప్రతియేటా అందించేందుకు నిర్ణయించుకున్నాం. మా నాయకుడికి ఈ పసి హృద యాల ప్రేమాభిమానాలు తోడవ్వడం చాలా ఆనం దంగా ఉంది.. అన్నారు. తమ వద్ద లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో టీటీడీ బోర్డు మాజీ సభ్యులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏపీ రమణ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిభూషణం, తెలుగుయువత అధికారప్రతినిధి సజ్జ అజయ్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్యక్రమాల ఇన్చార్జి బొంతు సాంబిరెడ్డి, రాజా, సుధాకర్, కోటిరెడ్డి, కిరణ్, యువజన నాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



చైతన్యరథం

# బీసీ కులగణనపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు

## ఎన్నికల్లో లబ్ధి.. రాజకీయ కుట్రలో భాగమే: కాలవ

- జగన్‌రెడ్డి రాజకీయ కుట్రలో బీసీలు పావులుగా మారవద్దు
- ఇన్నేళ్లుగా కులగణనపై కేంద్రప్రభుత్వాన్ని ఎందుకు ఒత్తిడి చేయలేదు?
- వైసీపీ ఎంపీలతో పార్లమెంట్‌లో కులగణనపై ఎందుకు మాట్లాడించలేదు?
- 76 మంది బీసీ నేతల్ని దారుణంగా చంపించి, వేలమందిని తప్పుడు కేసులతో జైళ్లకు పంపిన జగన్ రెడ్డి బీసీలకు న్యాయం చేస్తాడా?



అమరావతి: బీసీ కులగణనపై సీఎం జగన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందాలనే రాజకీయ కుట్రలో భాగంగానే అసమగ్రంగా కులగణన చేయిస్తున్నాడని దుయ్యబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాటాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే సామాజికవర్గాల వారీగా ప్రజల వివరాలు పాలకులకు తెలియాల్సి ఉందన్నారు. అలా తెలిస్తేనే తదనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి, తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. 1881 నుంచి 1931 వరకు ఐదుసార్లు బ్రిటీష్ ప్రభుత్వం దేశజనాభా లెక్కిస్తే, అందులో కులాలవారీగా కూడా వివరాలు సేకరించారు. స్వాతంత్ర్యానంతరం 1953లో ఏర్పాటైన కాకా ఖలేల్కర్ కమిషన్ కూడా సంక్షేమపథకాల అమలు, సమాజంలో వివిధ వర్గాల విభజన సక్రమంగా జరగడం కోసం కులగణన అవసరమని స్పష్టంగా చెప్పింది. 1979లో వచ్చిన మండల్ కమిషన్ కూడా ఇదే విధమైన వాదన వినిపించిందని కాలవ తెలిపారు.

**బీసీలకు రిజర్వేషన్లలో అన్యాయం**

దేశంలో జనాభాతో పాటు కులగణన కూడా జరగాలని ఇప్పటికి 253కమిషన్లు సిఫార్సు చేశాయి. చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ ప్రభుత్వం 2014లోనే కులగణన చేయాలని కేంద్రానికి సిఫార్సు చేసింది. ఇన్ని సిఫార్సులున్నా..ఇంత మంది డిమాండ్ చేస్తున్నా కేంద్రం జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టని కారణంగా సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లలో తీవ్రమైన అన్యాయం జరుగుతున్న మాట వాస్తవం. బలహీనవర్గాలు విద్య, ఉద్యోగాల్లో 27శాతానికి మించి ప్రతిఫలం పొందలేకపోతున్నాయి. కాకా ఖలేల్కర్ కమిషన్,మండల కమిషన్ ఆనాడు బీసీ కులాల గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసినందున కులాల లెక్కలు సరిగా లేకుండా పోయాయని కాలవ అన్నారు.

**జగన్ రాజకీయ అవకాశవాదం**

జగన్మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల అనంతరం ఖాయంగా ఇంటికి పోతాడు. ఈ నేపథ్యంలో కులగణన ముసుగులో బీసీలను వంచించడానికి కుటిల రాజకీయాలు చేస్తున్నాడు. బీసీల కులగణనపై పదేపదే తేదీలు మార్చాడు. కులగణన పేరుతో సేకరిస్తున్న లెక్కల్లో ప్రజల వేలిముద్రలు వేయించుకుంటూ, ఓటీపీలు కూడా అడుగుతున్నారు. ఇంత హడావుడిగా కచ్చితమైన వివరాలు లేకుండా, జగన్ రెడ్డి చేయిస్తున్న కులగణన కేవలం ఎన్నికల్లో లబ్ధికోసం తప్ప, వాస్తవంగా బీసీలకు మేలు చేయడానికి కాదు. వచ్చే ఎన్నికల్లో బీసీల ఓట్లు పొందడానికి జగన్ చేస్తున్న రాజకీయ కుట్రతప్ప, నిజంగా కులగణనపై జగన్ రెడ్డికి చిత్తశుద్ధి, ఆసక్తి లేవు. నిజంగా ఆయనకు బీసీలకు మంచి చేయాలనే ఆలోచన ఉంటే, వైసీపీ ఎంపీలు కులగణనపై ఎన్నిసార్లు మాట్లాడారో, ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారో ముఖ్యమంత్రి చెప్పాలి. 22 మంది సభ్యులు లోక్‌సభలో వైసీపీ తరుపున ఉన్నా.. ఏ రోజైనా వారు కులగణనపై కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించారా? అడగాల్సిన చోట అడగకుండా.. మాట్లాడాల్సిన సందర్భంలో మాట్లాడకుండా బీసీల కులగణన పేరుతో కుట్రలు చేయడం అనేది జగన్ రెడ్డి రాజకీయ అవకాశవాదం తప్ప మరోటి కాదని కాలవ విమర్శించారు.

**జగన్ రాజకీయ కుట్రలకు బీసీలు బలికావద్దు**

జగన్‌రెడ్డి నాయకత్వంలో ఏపీలోని బీసీలకు న్యాయం జరుగుతుందనడం అపోహ. వైసీపీ ప్రభుత్వం బీసీలను అడుగడుగునా అణగదొక్కుతోంది. 76 మంది బీసీ నాయకుల్ని అతి కిరాతకంగా హతమార్చిన ప్రభుత్వం ఇది. వేలమంది బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి, వారంతా జైళ్లలో మగ్గిపోయేలా చేసిన పెత్తందారీ ప్రభుత్వం. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే నిధులు...విధులు...నియామకాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఉంటుంది. బీసీల గళం రాష్ట్రస్థాయిలో మార్మోగడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని బీసీలు.. జగన్ రెడ్డిని నమ్మి, అతని రాజకీయ కుట్రలకు బలికావద్దని కోరుతున్నాం. రాజకీయలబ్ధి కోసం జగన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు ఆలోచనలో బీసీలు ఎవరూ పావులు కావద్దు. టీడీపీ-జనసేన ప్రభుత్వం రాగానే వెనుకబడిన తరగతుల సంక్షేమం, సంతోషం, రెట్టింపు అయ్యేలా అనేక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని కాలవ శ్రీనివాసులు తెలిపారు.

# ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా ఆమోదం

- మూడేళ్ల తర్వాత స్పీకర్ నిర్ణయం
- న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానన్న గంటా
- పార్టీ మారిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలకూ నోటీసులు
- రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ కుయుక్తులు



అమరాతి, చైతన్యరథం: రాష్ట్రం నుండి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు కొద్దికాలంలో ఎన్నికలుజరగనున్న తరుణంలో అధికార వైకాపా కుయుక్తులకు పాల్పడుతోంది. మూడేళ్ల క్రితం టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన రాజీనామాను ఇప్పుడు స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమోదించారు. 2021 ఫిబ్రవరిలో గంటా శ్రీనివాసరావు విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాజీనామా చేశారు. అయితే మూడేళ్ల పాటు ఈ రాజీనామా లేఖపై మౌనంగా ఉన్న స్పీకర్ రాజ్యసభ సభ్యుల ఎన్నికల ముందు నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 22వ తేదీన గంటా రాజీనామాను ఆమోదించారు. నియోజకవర్గ ఇంఛార్జ్‌ల మార్పులు నేపథ్యంలో వైసీపీలో చాలామంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారు. వీరంతా రాజ్యసభ ఎన్నికల్లో వ్యతిరేకంగా ఓటేస్తారేమోననే గుబులు అధికార పార్టీలో నెలకొంది. ఈ నేపథ్యంలో కుయుక్తులకు పాల్పడుతోంది. గంటా రాజీనామా ఆమోదంతోపాటు ఒక పార్టీ సింబల్ పైన గెలిచి మరో పార్టీలోకి మారిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నోటీసు జారీ చేశారు. వైసీపీ నుండి గెలిచి టీడీపీలో చేరిన ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిల శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వైసీసీ గతంలోనే స్పీకర్‌ను కోరింది. అలాగే టీడీపీ నుండి గెలిచి వైసీపీ పంచన చేరిన వల్లభనేని వంశీ, మద్దాళి గిరి, కరణం బలరామ్, వాసుపల్లి గణేష్‌పైన వేటు వేయాలని టీడీపీ కూడా గతంలోనే ఫిర్యాదు చేసింది. ఇప్పుడు ఈ ఎనిమిది మందికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. మీపైన ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని అడిగారు. కాగా సమాధానం చెప్పేందుకు తమకు కొంతసమయం కావాలని ఎమ్మెల్యేలు అడగగా ఈనెల 26వ తేదీ వరకు సమయమిచ్చారు.

**న్యాయ సలహా తీసుకుంటా: గంటా**

ఎప్పుడో మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదించడం ఏంటని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. తనను సంప్రదించకుండానే ఎలా రాజీనామాను ఆమోదిస్తారని అడిగారు. రాజీనామాను ఆమోదించడంలో స్పీకర్ నిబంధనలు పాటించలేదన్నారు. జగన్‌లో రాజ్యసభ ఎన్నికల భయం కనిపిస్తోందన్నారు. రానున్న రాజ్యసభ సభ్యుల ఎన్నికలో తన ఓటును వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఓటును వినియోగించడంపై న్యాయ సలహా తీసుకుంటానని గంటా శ్రీనివాసరావు చెప్పారు.

### బెంగళూరులో టీడీపీ ఫోరం సభ్యుల ఆధ్వర్యంలో

# లోకేష్ జన్మదిన వేడుకలు




బెంగళూరు (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు ఏపీతో పాటు తెలంగాణ, కర్నాటక రాష్ట్రా ల్లో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎక్కడికక్కడ కేక్‌లు కట్ చేసి సంబరాలు చేపట్టారు. నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు ఘనంగా నిర్వహిం చారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు. లోకేష్ ప్రస్థానం తెలియ జేసే లా వినూత్నంగా ఫ్లాష్ కార్డులతో లోకేష్ కు బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని రాబోయే టీడీపీ ప్రభుత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడన్నారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడల పనిచేసి పార్టీ నీ బలోపేతం చేయాలన్నారు. యువగళం పాదయాత్రతో ప్రజల మన్ననలు పొందిన గొప్ప యువ నాయకుడన్నారు. నారా లోకేష్ నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు , యువకులు రాజకీయాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు




### విశాఖలో స్కూబా డైవింగ్‌తో లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా విశాఖలో టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ స్కూబా డైవింగ్‌తో విశాఖ సాగర గర్భంలోకి వెళ్లి లోకేష్ చిత్ర పటాన్ని ప్రదర్శించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ పై ఉన్న అభిమానంతో ఈ సాహస ప్రక్రియ చేపట్టినట్లు ప్రణవ్ వివరించారు.



### కృష్ణా నదిలో వంద అడుగుల ఫ్లెక్సీతో లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు రాజధాని రైతు పులి చిన్నా వినూత్న రీతిలో పుట్టినట్టి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణా నదిలో వంద అడుగుల ఫ్లెక్సీ ని పడవల మధ్య ఊరేగిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నది తీరంలో తెలుగుదేశం నేతలు పసుపు రంగు పొగ బాంబులతో సందడి చేశారు.

# లోకేష్ నాయకత్వంలోనే నవ్యాంధ్రకు నవశకం

- లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): నవ్యాంధ్రప్రదేశ్ నవశకం స్వప్నం తెలుగుదేశం పార్టీ యువనేత నారాలోకేష్ నాయకత్వంలోనే సాకారం అవుతుందన్నారు మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. [illegible]

## భవిష్యత్తు తరాల నాయకుడు లోకేష్ బాబు

- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు

రాజోలు (చైతన్యరథం): భవిష్యత్ తరాల నాయకుడు నారా లోకేష్ బాబు అని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. [illegible]



## కామసాని ఉదయ్ కుమార్‌ని టీడీపీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం

- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో మంగళవారం నాడు వైఎస్సార్ పార్టీ నేత కామసాని ఉదయ్ కుమార్ ఆ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. [illegible]

## భవిష్యత్తు సారథి నారా లోకేష్

- మహిళల రక్తదాన శిబిరంలో ఆదిరెడ్డి శ్రీనివాస్
- 150 మంది తెలుగు మహిళలు రక్తదానం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగు మహిళ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. [illegible]

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి నారా లోకేష్

- కార్యకర్తల సంక్షేమం కోసం నిధిని ఏర్పాటు చేసిన లోకేష్
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులో యువనేత జన్మదిన వేడుకలు



నెల్లూరు (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నారా లోకేష్ అని [illegible]

## జయహో బీసీ గర్జనకు బ్రహ్మరథం పట్టిన బీసీ నాయకులు

పెద్దారవీడు (చైతన్యరథం): మండలం దేవరాజుగట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. [illegible]



# బీసీలను అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత టీడీపీదే!



# లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరులో సైకిల్ ర్యాలీ



# టీడీపీ సునామీలో వైసీపీ గల్లంతు: కోవెలమూడి

- లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ బైక్ ర్యాలీ



లోకేష్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం


# రక్తదాతలే ప్రాణదాతలు



# తెలుగు యువత ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు



# డోన్ నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగురవేద్దాం



# శ్రీరాముడి విగ్రహం తల నరికిన వారెవ్వరు?

# మూడేళ్ళయినా తేల్చని వైసీపీ ప్రభుత్వం!

## విజయనగరం జిల్లా రామతీర్థంలో జరిగిన ఘటన. ప్రభుత్వానికి దోషులు ఇంకా దొరకలేదంటూ భక్తుల ఆవేదన

